# అవస్థ

పిల్లలూ , ఈ అవస్థ అనే పదం మన పెద్ద వాళ్ళ నోటి నుంచి ఎప్పుడో ఒకప్పుడు వినే ఉంటాము కదా.. అసలు ఈ అవస్థ ఎన్ని రకాలు , వాటి పరిస్థితి ఏమిటో చూద్దామా ?

అవస్థ అంటే స్థితి, దుస్థితి, దురవస్థ అని అర్థాలు ఉన్నాయి.

అవస్థాద్వయము - సుఖము, దుఃఖము

అవస్థా త్రయము - జాగ్రదావస్థ, స్వప్నావస్థ, సుషుప్తావస్థ

అవస్థాచతుష్టయము (వేదాంత పరంగా) - జాగ్రత్తు, స్వప్నము, సుషుప్తి, మోక్షము

అవస్థాచతుష్టయము (వైద్య పరంగా) - బాల్యము, కౌమారము, యౌవనము, వార్ధక్యము. "పంచదశ పర్యంతం బాల్యం, ఆత్రింశద్వర్షం కౌమారం, ఆపంచాశద్వర్షం యౌవనం, తత ఊర్ధ్వం వృద్ధత్వం" అని పెద్దలు ఊరికే అనలేదు కదా.

అవస్థాపంచకం (యోగం) - అవిద్య, అస్మిత, రాగం, ద్వేషము, అభినివేశము

అవస్థాషట్కము - పుట్టుట, ఉండుట, పెరుగుట, మారుట, క్షీణించుట, నశించుట


మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

**అవస్థాసప్తకము** - గర్భము, జన్మము, బాల్యము, యౌవనము, ముసలితనము, మరణము, నరకము

**అవస్థాష్టకము** - కౌమారము, పౌగండము, కైశోరము, యౌవనము, బాల్యము, తారుణ్యము, వృద్ధత్వము, వర్షీయస్త్వము

**అవస్థాదశకము** - దర్శనము, మనస్సంగము, సంకల్పము, జాగరము, కార్శ్యము, అరతి, అలజ్జ, ఉన్మాదము, మూర్ఛ, మరణము. వీటికి ఇంకో రెండు అవస్థలు (జ్వరము, సంతానము) కలిపి **ద్వాదశావస్థలు** అని అంటారు అట.

ఇదీ అవస్థల కథ.

**Keywords: avastha, avasthAdwayamu - sukhamu, du@hkhamu, avasthA trayamu - jAgradAvastha, swapnAvastha, suShuptAvastha, avasthAchatushTayamu (vEdAnta paramgaa) - jagrattu, swapnamu, sushupti, mOkshamu, avasthAchatushTayamu (vaidya paramgaa) - bAlyamu, kaumAramu, yauvanamu, vArdhakyamu, avasthApanchakam (yOgam) - avidya, asmita, rAgam, dwEshamu, abhinivESamu, avasthAShaTkamu - puTTuTa, unDuTa, peruguTa, mAruTa, kshINincuTa, naSincuTa, avasthAsaptakamu -garbhamu, janmamu, bAlyamu, yauvanamu, musalitanamu, maraNamu, narakamu, avasthAshTakamu - kaumAramu, pauganDamu, kaiSOramu, yauvanamu, bAlyamu, tAruNyamu, vRddhatvamu, varshIyastwamu, avasthAdaSakamu - darSanamu, manassangamu, sankalpamu, jAgaramu, kArSyamu, arati, alajja, unmAdamu, moorCha, maraNamu, jvaramu, santAnamu, dwAdaSAvasthalu**



PDF created with pdfFactory trial version www.pdffactory.com